నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 9 ఆగస్టు 2023



13న డ్రోన్ ప్రదర్శన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వర్షం కారణంగా నిలిచిపోయిన డ్రోన్ ప్రదర్శన ఈనెల 13 న యథావిధిగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం హైదరాబాద్ నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 28 న మహబూబ్ నగర్ లోని మినీ ట్యాంక్ బండ్ పై పెద్ద ఎత్తున డ్రోన్ ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ,అయితే వర్షం కారణంగా వాతావరణం సహకరించకపోవడం వల్ల డ్రోన్ ప్రదర్శన వాయిదా వేయడం జరిగిందన్నారు.ఇప్పుడు వర్షాలు తగ్గి వాతావరణము అనుకూలంగా ఉన్నందున ఈనెల 13 న సాయంత్రం 7 గంటలకు యథావిధిగా ట్యాంక్ బండ్ పై డ్రోన్ ప్రదర్శనను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. డ్రోన్ ప్రదర్శన విద్యార్థులలో,చిన్నారులలో వినోదంతో పాటు,విజ్ఞానాన్ని కలిగిస్తుందన్నారు. అంతేకాక నూతన సాంకేతిక పరిజ్ఞానం తో వివిధ రంగాలలో డ్రోన్ ల వినియోగం తదితర విషయాల పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లో 400 డ్రోన్ ల తో డ్రోన్ ప్రదర్శన నిర్వహించారు. మహబూబ్ నగర్ లో 450 డ్రోన్ ల తో ప్రదర్శన నిర్వహిస్తున్నామని,జిల్లా స్థాయిలో ఇది అతి పెద్ద డ్రోన్ ప్రదర్శన అని ఆయన తెలిపారు.జిల్లా కేంద్రంలోని పాఠశాలల, కళాశాల విద్యార్థులతో పాటు, ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఉమ్మడి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున మినీ ట్యాంక్ బండ్ కు తరలివచ్చి 13 న నిర్వహించే డ్రోన్ ప్రదర్శనను తిలకించాలని మంత్రి కోరారు.

గృహలక్ష్మి పథకం గడువు పెంచాలి : సీపీఐ(ఎం)

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు కేవలం వారం రోజులు మాత్రమే ప్రభుత్వం గడువు ఇచ్చిందని, ఆ గడువును నెల రోజులపాటు పొడిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు ప్రభుత్వానికి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులము ఆదాయము పొజిషన్ సర్టిఫికెట్ బ్యాంక్ అకౌంట్ లాంటి సర్టిఫికెట్లు జమ చేసి దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన విధించిందన్నారు. కానీ ఏ ఒక్కరితో కూడా ఇప్పటికిప్పుడు ఇన్ని సర్టిఫికెట్లు లేవన్నారు. గడువు తక్కువగా ఉండడంతో అనేకమంది లబ్ధి దారులు దరఖాస్తు చేసుకోకుండా నష్టపోతారని ఆయన అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి నెలరోజుల గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భరోసా ఇవ్వని గృహలక్ష్మి

- పెరిగిన మెటీరియల్ ధరలు
- గృహలక్ష్మికి దరఖాస్తుల ఆహ్వానం.
- ఈనెల 10 చివరి తేది
- పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు..
- రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి శ్రీకారం

గూడు లేని నిరుపేదలకు గృహ యోగం పట్టనుందనుకుంటున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం పేదలకు నిరాశా మిగిల్చింది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పెరిగిన ధరల వల్ల ఇచ్చే రూ. 3 లక్షలు ఏమూలకు సరిపోవనే విమర్శలు వస్తున్నాయి. మూడు విడతల్లో రూ.3లక్షల సాయం అందించాలని నిర్ణయించినా..బడ్జెట్ పెంచడంపై ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం దారుణం.



నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. మొత్తం 36 వేల ఇండ్లు మంజూరు చేయాల్సింది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని జడ్చర్ల,తెలకపల్లి ,లింగాల పెబ్బేరు, ఐజ పరిధిలో గహాల ఆర్థిక సాయంకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ఏమూలకు సరిపోవని పేదలు అంటున్నారు.

మార్గదర్శకాలు ఇలా : ఈనెల 10 వతేదీలోపు ఆశావహులు తమ దరఖాస్తులను మండల, మున్సిపాలిటీ, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఆగస్టు 20వ తేదీ నాటికి క్షేత్రస్థాయిలో విచారణ చేసి 25వ తేదీ లోపు లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. నియోజకవర్గంలో ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీ మైనార్టీలకు 50 శాతానికి తగ్గకుండా ప్రాధాన్యం ఇస్తారు. మహిళ పేరు మీదే బిల్లు మంజూరు చేస్తారు. తెల్ల రేషన్ కార్డు , సొంత స్థలం ఉండాలి. రెండు గదులు టాయిలెట్ తో ఇల్లు నిర్మించుకోవాలి. జీవో 59 ద్వారా లబ్ధి పొందిన వారు అనర్హులు. బేస్మెంట్ వరకు రూ.లక్ష, రూఫ్ లెవల్ వరకు రూ.లక్ష, నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.లక్ష ఇస్తారు. క్షేత్రస్థాయి తనిఖీలు, బిల్లుల పరిశీలన, బిల్లుల అప్రూవల్స్, బిల్లుల విడుదల అన్ని కలెక్టర్ స్టేట్ మోడల్ అకౌంట్ నుంచి లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేస్తారు. పథకం అమలుకు సీజీజీ ద్వారా ప్రత్యేకంగా మొబైల్ యాప్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే పథకం అమలు చేస్తారని అధికారులు తెలిపారు.మూడు దశల నిర్మాణ ఫొటోలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పథకం కోసం మహిళల పేరిట ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలి.

బడ్జెట్‌ను పెంచాలి

జిల్లాలో పేదలు ఇళ్ల నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఏమూలకు సరిపోవు. ముఖ్యంగా స్టీల్, సిమెంటు, ఇటుక, నిర్మాణ కూలీల ఖర్చులు పెరిగాయి. ఇప్పటికైనా నిర్మాణ ఖర్చులకు తగినట్లుగా బడ్జెట్‌ను పెంచాలని వారు కోరారు.

ఐదు లక్షలు ప్రకటించాలి



ఐదేళ్ల తర్వాత నిధులు పెంచాల్సింది పోయి ఇంకా తగ్గించడం భావ్యం కాదు. ముఖ్యంగా గృహలక్ష్మి పేరుతో మూడు లక్షలు ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇదిసరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే గృహలక్ష్మి కింద రూ. ఐదు లక్షలు కేటాయించి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి. లేనిచో పేదల చేత ఆందోళన చేయక తప్పదు.

ఎ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

కొనసాగుతున్న స్కూల్ స్వీపర్ల సమ్మె



మహబూబ్ నగర్ : స్కూల్ స్వీపర్ల సమస్య పరిష్కరి ంచాలని 44 రోజులుగా కొన సాగు తున్నది. మంగళవారం ధర్నా చౌక్ లో జరుగుతున్న సమ్మెలో రాష్ట్ర అధ్యక్షుడు ఘటన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ సీపర్లు వ రిలేదీక్షలు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు నెలకు 1623 రూపాయలు మరికొందరికి 4000 రూపాయలు కుటుంబం ఎలా గడుస్తుందని వారు విమర్శించారు . అదేవిధంగా ఈరోజు జిల్లావిద్యాశాఖ అధికారికి మెమోరాండం ఇచ్చామన్నారు. చాలి చాలని వేతనాలతో స్కూలు స్వీపర్లు ఆరోగ్యం సీడించి ఎంతోమంది చనిపోయారని వివరించారు. అదేవిధంగా కనీస వేతనం27000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ చంద్రాయుడు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కే నర్సింలు కోశాధికారి బి బాలరాజు నాగమణి యాదయ్య జయమ్మ భరతు ఆంజనేయులు గౌడ్ వెంకటమ్మ వీరన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులకు సర్కారు సాయం : ఎమ్మెల్యే

జడ్చర్ల : కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎవరు చేయని సాయం మొట్ట మొదటిసారిగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రూ. లక్ష ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులవృత్తుల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 300 మంది లబ్ధిదారులకు కలెక్టర్ శ్రీ జి.రవి నాయక్ గారితో కలిసి రూ.లక్ష ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీ కులవృత్తులను పట్టించుకోలేదన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా లబ్ధిదారుని పేరుపై లక్ష రూపాయలు అందచేస్తున్నామని, బీసీ కులవృత్తిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపిణీ నిరంతర ప్రక్రియాని, ప్రతినెలా 300 మందికి సాయమందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.త్వరలోనే క్రిస్టియన్, మైనార్టీ వర్గాలకు కూడా ఆర్థిక సాయం పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, అభిమన్యు రెడ్డి, ముడా డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్, జహీరుద్దిన్ అలీ ఖాన్ లకు ఘన నివాళులు



మహబూబ్ నగర్ : గద్దర్, జహీరుద్దీన్ అలీ ఖాన్ లకు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు..కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు గులాం అహ్మద్ (జహీర్) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ జహీరుద్దీన్ అలీ ఖాన్ లకు నివాళులర్పించారు. వారి మృతికి సంతాపకంగా 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గద్దర్, జహీరుద్దీన్అలీ ఖాన్ ల సేవలను కొనియాడారు. మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ జహీర్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు గద్దర్ తన పాట, ఆటలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఎక్కడా అన్యాయం జరిగినా గద్దర్ తన పాట, మాటలతో ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ జహీరుద్దిన్ అలీ ఖాన్ ప్రజా సమస్యలను తన పత్రికలో ప్రచురించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేవారని అన్నారు. గద్దర్, జహీరుద్దిన్ అలీ ఖాన్ ల మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు లింగం నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టి మాజీ అధ్యక్షులు అజ్మత్ అలీ, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు అవెజ్, నాయకులు పిర్ మహమ్మద్ సాదిక్, నాగరాజు, ఫాహీం, సల్మాన్, సిరాజ్. అజిజ్,తాహెర్,చావుష్, అబుభాకర్. మోయిజ్.శ్రీహరినాయక్, ఆలీ పాల్గొన్నారు.

వరలక్ష్మికి దరఖాస్తులు చేసుకోండి : ఎంపీడీఓ



హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తెలిపారు మంగళ వారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులు దరఖాస్తులు అందజేసేందుకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో పంచాయతీ కార్యదర్శులను సమీప గ్రామాలలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు దరఖాస్తు చేసుకునేవారు ఆధార్ కార్డు ఓటర్ ఐడి రేషన్ కార్డు తో పాటు దరఖాస్తు ఫారం లో నింపి ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఇవ్వాలని సూచించారు. ఈ నెల 10న చివరి తేదీ ఉంటుందని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో వెంకటరెడ్డి వేణు టిఆర్ఎస్ నాయకుడు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తల్లి ముర్రు పాలతోనే పిల్లల ఆరోగ్యం



నవతెలంగాణ- మిడ్జిల్

పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి ముర్రు పాలు తాగించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్లు అన్నారు. ఆరు నెలలు తల్లిపాలునే పిల్లలకు తాపించా లని అంగన్వాడీ టీచర్లు బాలిం తలకు అవగాహన కల్పించారు. మంగళవారం మండ లం లోని అంగన్వాడి కేంద్రాలలో వెలుగోముల, సింగందొడ్డి, నాయకుని తాండ,లాకియతాండ బైరంపలి, మంగలి గడ్డ తాండ, ల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలకు గర్భవతులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. వెలుగమ్ముల అంగన్వాడి సెంటర్లో విద్యార్థికి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లీలావతి, మంజుల, రంగమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులవృత్తులకు ప్రభుత్వం ప్రాధాన్యత : ఎంపీపీ



నవ తెలంగాణ- మిడ్జిల్

అన్ని కులవృత్తులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రాధాన్యతిస్తున్నారని వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న అర్హులైన పేదలందరికీ లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని ఎంపీపీ సుదర్శన్ జెడ్పీటీసీ శశిరేఖ బాలు తెలిపారు. మండలానికి 50 మంది లబ్ధిదారులకు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కులను కులవృత్తిదారులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రాధిక వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు నవీనాచారి గంజి శేఖర్ తిరుపతి నాయక్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాసులు, వెంకటయ్య, సుకుమారు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీకాంత్‌కి బీసీ కులవృత్తి చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు,ముస్తాఫా, శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

రాజాపూర్ : మండలంలోని ఉమ్మడి దోండ్లపల్లి గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కుల వృత్తిదారులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. వారిలో ఎంపికైన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11మందికి జరిమానా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ట్రాఫిక్ సిబ్బంది టౌన్ దగ్గర, పట్టణంలో పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 11 మంది ద్విచక్ర వాహన చోదకులు పట్టు పడినట్లు వారు తెలిపారు. వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు లో హాజరుపరచగా డి నిర్మల జడ్జి ఇద్దరికి 4000/-, ఇద్దరికి 2500/- మరియు ఎదుగురికి 2000/- చొప్పున మొత్తం 27000/- నగదు జరిమానా విధించినట్లు వారు తెలిపారు.ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ని పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీ కుటుంబము, ఎదుటి వారి కుటుంబం కూడా ఇబ్బందుల పాలావుహారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

ఉపాధి కూలీ మృతి

నవతెలంగాణ- మిడ్జిల్

ఉపాధి కూలీ కావాలి రాములు మృతి చెందిన సంఘటన మండలంలోని వస్పుల గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో రోడ్డు పక్కన చెట్లు నాటుతుండగా కుప్పకూలి కింద పడిపోయినాడు వెంటనే తోటి ఉపాధి కూలీలు చూడగా చనిపోయినట్లు తెలిపారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ ఏపీవో రాజేష్ కు సమాచారం అందించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అతనికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు.

నాటిన చెట్లను సంరక్షించుకుందాం : ప్రిన్సిపల్

నవ తెలంగాణ- మిడ్జిల్

నాటిన ప్రతి చెట్టును సంరక్షించుకునే బాధ్యత విద్యార్థులది అధ్యాపకుల దేనని ప్రిన్సిపల్ వెంకటయ్య అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. చెట్లను పెంచితే వర్షాలు సమృద్ధిగా పడతాయని చెట్ల ద్వారా గాలి వాక్సీజన్ ఇస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా ఒక్క మొక్కను నాటి పెరిగే వరకు పెంచే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సెకండ్ ఏఎన్ఎంల అరెస్టును సీఐటీయూ ఖండన



మహబూబ్ నగర్ : శాంతియుతంగా ధర్నా చేస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ లను అరెస్టులను సీఐటీయూ నాయకులు ఖండించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న సీఐటీయూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సెకండ్ ఏఎన్ఎంల) అక్రమ అరెస్టులను సరి కాదని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఫాసిద్దీన్ అన్నారు. సీఐటీయూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ , నాయకురాలు నేహా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించినటువంటి సెకండ్ ఏఎన్ఎంలో శాంతియుతంగా కలెక్టరేట్ ముందు ధర్నా వంటవార్పు కార్యక్రమాన్ని చేపడితే అక్రమ అరెస్టు చేయడం చాలా సిగ్గు సెట్ అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ రంగాలలో ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నారని, విలీనం చేస్తున్నారని తెలిపారు. కానీ కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించినటువంటి సెకండ్ ఏఎన్ఎం లకు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ప్రభుత్వం 1520 పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ చేసింది. గత ఎన్నో సంవత్సరాల నుంచి సేవలందిస్తున్న వీరికి పర్మినెంట్ చేసిన తర్వాతనే ఈ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్ లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఏ జిల్లాలో అరెస్టులు చేయలేదు కానీ మహబూబ్నగర్ జిల్లాలో అరెస్టులు చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఈ జిల్లా మెజిస్ట్రేట్ అయినా కలెక్టర్ . కార్మికులు హక్కుల కోసం ధర్నాలు చేస్తుంటే పర్మిషన్లు ఇవ్వకుండా కార్మికులను అరెస్టు చేయించడం చాలా సిగ్గుచేటన్నారు. తక్షణమే ఈ జిల్లాలో ఉన్న సెకండ్ ఏఎన్ఎం కార్మిక సమస్యలను పరిష్కరించాలని చేశారు. ఈ కార్యక్రమంలో నేహా, భాగ్యమ్మ, వెంకటేశ్వరి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాల నుంచి దేశాన్ని కాపాడుకుందాం : పలువురు మహిళా వక్తలు



మహబూబ్ నగర్ : విద్వేషా రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకుందామని పలువురు మహిళ వక్తలు అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మణిపూర్ లో జరుగుతున్న సంఘటనలకు నిరసనగా 'మహిళా ఆక్రోశం' పేరిట సభ నిర్వహించారు. సభలో పలువురు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో మహిళలపై జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా చేసిందన్నారు. మణిపూర్ సంఘటన దేశచరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మణిపూర్ లో రెండుతెగల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇలాంటి సంఘటలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాల్సిన అవసరం ఉందన్నారు. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే సమస్యలు పరిష్కారం కావని, దీపాన్ని కాపాడడం కోసం మన చేతుల్ని అడ్డుపెట్టి హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ ఒక మనిషిని మరో మనిషి ద్వేషంచని సమాజం, ఒక జాతి మరోజాతిపై దాడి చేయని సమాజం కోసం ప్రజాస్వామిక దేశం కోసం ఇవాళా ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా కళాకారుడు వన్నాడ అంజయ్య తన పాటలతో అలరించారు. అనంతరం సమూహ ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. సభలో మహిళా సంఘాల ప్రతినిధులు ఖాలీదా పర్వీన్, చైతన్య మహిళా సంఘం ప్రతినిధి శ్రీదేవి, ఐద్వా అధ్యక్షురాలు పద్మ, తస్లీమ్ ఫర్జానా, ఫాతిమా, మేరిగ్రేస్, హెల్డ పురుషోత్తం, మేరి మనోహర్, సామాజిక వేత్త హనీఫ్ అహ్మద్, టిఎఫ్‌టీయా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం ఖలీల్, సుందర్ పాల్, హజ్ సలీం, అహ్మద్, గయాజ్, వెంకటేశ్, ఖాజా నిజాముద్దీన్,ఆనంద్,జంబులయ్య, చంద్రయ్య, జక్కగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

12 న ధర్నాను జయప్రదం చేయండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకై ఆగస్టు12న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చెయ్యాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కోరారు. మంగళవారం సాయంత్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పోరాట కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్, కె. రవికుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిత్య,ఎస్. వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమూద్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు నియామకాలు పూర్తి చేయాలని, పిఆర్సి ప్రకటించి, మధ్యంతర భృతి విడుదల చేయాలని, 317 బాధితుల సమస్యలను పరిష్కరించాలన్నారు. . సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో టి.టి.డి కళ్యాణ మండపం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 1న హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్. కిష్టయ్య,శ్రీశైలం, నారాయణమ్మ వామన్ కుమార్,అజయ్, జయంతి,నర్సప్ప,చంద్రయ్య, రవీంద్రప్ప, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



రాజాపూర్ : రాజపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ఎంపీపీ నిధుల ద్వారా మంజూరు అయిన 2.0లక్షల విలువగల పనులను బాలయ్య ఇంటి నుండి యాదయ్య ఇంటి వరకు మంజూరు అయిన అండర్ డ్రైనేజీ పనిని రాజాపూర్ మండల రాజాపూర్ మండల ఎంపీపీ సుశీల రమేష్ , జడ్పీటీసీ మోహన్ నాయక్ ,మహబూ బ్‌నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ మేకల శ్రీశైలం యాదవ్ , కల్లేపల్లి ఎంపీటీసీ భామిని, సర్పంచ్ బాల మణి శ్రీశైలం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కల్లేపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పి శ్రీనివాస్,మండల నాయకులు రఘునందన్, రాంగోపాల్, వెంకట్ రెడ్డి, బండ శ్రీనివాస్, వాలు నాయక్, మహేష్ ఆర్ ప్రతాప్ సింగ్ కే మహేష్ కుమ్మరి శ్రీను, శంకర్, మోహన్, శేఖర్ రేఖ్య, యాదయ్య , యువకులు పాల్గొన్నారు.

ఆహ్వానించి దాడి చేస్తారా ?

మిడ్జిల్ : ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఆహ్వానించి బీజేపీ కౌన్సిలర్‌ని దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జడ్చర్లలో జరిగిన బీసీ బంధు చెక్కుల కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ పై టిఆర్ఎస్ కార్యకర్త దురుసు ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు అయినటువంటి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానిస్తే వెళ్లినటువంటి బిజెపి కౌన్సిలర్ కుమ్మరిరాజు కుర్చీ లేదని అడిగినందుకు టిఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి రాజు పై దాడి చేయడం కార్యక్రమానికి పిలిచి అవమానించింది కాక దాడి చేసినటువంటి టిఆర్ఎస్ కార్యకర్తపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

అభివృద్ధిలో అగ్రబాగాన జడ్చర్ల

- సంక్షేమ పథకాల అమలులోనే విజయరహస్యం
- వెయ్యి కోట్ల ఖర్చుతో అనేక పథకాలు
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మా విజయ రహస్యం. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపును ఎవ్వరూ ఆపలేరు.జడ్చర్ల నియోజకవర్గానికి ఇప్పటి వరకు రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేసి బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేశాం. అభివృద్ధిలో జడ్చర్ల అగ్రబాగాన నిలిచి ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే సి లక్ష్మారెడ్డి అన్నారు. నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ ప్రజలేకాదు... దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుపిస్తున్నారు.ఎనిమిదేండ్ల కాలంలో గ్రామీణ ప్రాంతాలల్లో 80 శాతం రహదారులను పూర్తి చేశాం. ముఖ్యంగా డ్రైనేజి వ్యవస్థ, సీసీ రోడ్లు, తాగు, సాగునీటితో పాటు అసంపూర్ణంగా పనులను పూర్తి చేస్తున్నాం.సమస్యలు లేని నియోజకవర్గంగా జడ్చర్ల అతిత్వరలోనే దేశంలోనే అగ్రభాగాన నిలువబోతోంది. మాకు ప్రజాసమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి చేయడమే ప్రధాన ఎజెండా. గత ఎమ్మెల్యేలు ఎవ్వరైనా ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదు. బీఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత నిత్యం నియోజకర్గంలోనే ఉంటున్నాం. అసెంబ్లీ సమావేశాలు ముఖ్యమైన పనులు ఉంటేనే హైదరాబాద్‌లో ఉంటున్నాం. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రజల ఆశీర్వాదం పుష్కలంగా ఉంది. పనిచేసేవారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.ఉమ్మడి రాష్ట్రంలో అవహేళన చేసిన వారు నేడు ప్రశంసిస్తున్నారు. దిగుబడులు పెరిగాయి. రైతు బంధు ద్వారా రైతులు ఆర్థిక సమస్యల నుంచి అధిగమించారు. రైతు చనిపోతే... బీమా రూ. 5 లక్షల సహాయం అందిస్తున్నాం. ఇక పేద ఆడపిల్లల పెళ్లీల కోసం కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పేరుతో ప్రతి ఆడబిడ్డకు రూ. లక్ష 16 వేలు అందిస్తున్నాం. ఇక ఫింఛన్లు రూ. 500 ల నుండి 2వేలు వృద్ధులు, ఒంటిరి మహిళలకు ఇస్తే... వికాంగులకు మూడు వేలు ఇస్తున్నారం. త్వరలోనే వీటిని సైతం పెంచబోతున్నాం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యంగా 2018 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి లక్ష లోపు బ్యాంకు రుణం రైతులకు రుణ విముక్తిని చేస్తున్నాం.సీఎం రీలీఫ్‌ఫండ్, ఎల్‌ఓసి వంటివి నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నాం.ప్రజాసమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్న నమ్మకం మాకు ఉంది. ఏదీ లేకుండా మసి బూసి మారేడు కాయలు అమ్మే నాయకుల మోసాలను ప్రజలు ఎప్పటికీ నమ్మరని మా విశ్వాసం.

నవతెలంగాణ
వనపర్తి
2
బుధవారం 9 ఆగస్టు 2023



ప్రభుత్వ నియమాలతో పథకాలు అమలు చేయాలి: కలెక్టర్

వనపర్తి : జిల్లాలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ నియమ నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించి యుద్ధప్రాతిదికన పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, డిప్యూటీ తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా పలు సూచనలు చేశారు. గృహలక్ష్మి, బీసీ/మైనారిటీ లకు లక్ష రూపాయల పథకం, హౌజ్ సైట్ పట్టాల పంపిణీ, దళిత బంధు, తెలంగాణకు హరిత హారం, జీ. ఒ నెంబర్ 58, 59 , 84, కారుణ్య నియామకాలు, గ్రామ పంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్ ల నిర్మాణం తదితర అంశాలపై అంశాల వారీగా అధికారులు చేయాల్సిన పని పై అవగాహన కల్పించారు. జీ.ఒ యం.ఎస్ నెంబర్ 84 ను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిబంధనలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. 84 జీఓను వివరిస్తూ మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ కాకుండా కేవలం నోటరీ కలిగిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేసేందుకు వీలు కల్పిస్తుందన్నారు.

ఆగస్టు 10 లోగా దరఖాస్తులు చేసుకోవాలి:కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి

తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న పేద గృహిణులు, ఒంటరి మహిళలు గృహలక్ష్మి ద్వారా స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్లు లేని పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.3.00 లక్షల ఆర్థిక సహాయం, వంద శాతం సబ్సిడీ పై మంజూరు చేసి స్వంత ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. నియోజకవర్గం నుంచి 3000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ది చేకూర్చుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలో ఈ పథకం అమలులో ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పేద మహిళలు తగిన ఆధారాలతో ఏ రూపంలో అయిన అంటే ప్రోఫార్మ లో లేదా తెల్ల పేపరు పై పూర్తి వివరాలతో దరఖాస్తు రాసి ఇవ్వవచ్చు అని తెలిపారు. ఆగస్టు, 10 లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే స్క్రూటినీ చేసేవిధంగా ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు తగు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆంగ్ల భాష పై పట్టు కల్పించాలి : డీఈఓ

పెద్దమందడి : ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టు కల్పించాలని వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందు రాజులన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో భాగంగా జరుగుతున్న ఆంగ్లం శిక్షణ కార్యక్రమానికి వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం జిల్లా విద్యాధికారిని సన్మానించారు. కార్యక్రమంలో పెద్దమందడి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శ్రీ మతి ఉమాదేవి, మరియు మద్దిగట్ల మోజెర్ల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఈశ్వరా చారి మరియు ఉపాధ్యాయలు, పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం

మదనాపురం : మదనాపురం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అబ్రహం లింకన్ ని ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ మండల నాయకులతో కలిసి మంగళవారం ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు,నాయకులు తహసీల్దార్ తో పరిచయం చేసుకొని మండల వివరాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,రైతు బందు మండల అధ్యక్షులు హనుమాన్ రావ్, ఎంపీటీసీల మండల అధ్యక్షులు కురుమన్న, డైరెక్టర్ కుర్వ నరసింహులు, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్, గోపిస్వామి, మహదేవన్ గౌడ్, దేశీ వెంకటేష్ యాదవ్, కరుణాకర్, కిషన్, కొండన్న, తాతయ్య పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జీ కోసం స్థల పరిశీలన

మదనాపురం : మండలంలోని రామన్ పాడ్ రైల్వే గేటు దగ్గర అండర్ బ్రిడ్జీ ఏర్పాటు కోసం వనపర్తి జిల్లా ఆర్డీవో పద్మావతి మంగళవారం స్థల పరిశీలన చేశారు.రైల్వే అధికారులు ఏడీఎన్ రాజు, జేఈ శ్యామ్ లతో కలిసి గేటు సమీపంలో స్థలాన్ని చూసి మండల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, సర్వేయర్ సుచరిత తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

వనపర్తి రూరల్ : వనపర్తి పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ కొమ్ము శ్రీను మరణం పట్ల ఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ.55 వేలను ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్ కుమార్ రెడ్డి ద్వారా ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన నిరుపేదలకు మంత్రి, బీఆర్ఎస్ ఎప్పటికీ తోడుగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో , 22వ వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి సబ్బి రెడ్డి యుగంధర్ రెడ్డి వనపర్తి పట్టణ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు సుగూరు రాము, బీఆర్ఎస్ నాయకులు మెకానిక్ శీను, విక్రమ్, బీఆర్ఎస్ యువత , నాయకులు మంద రాము జీవి ప్రశాంత్ మోహన్ నాగరాజ్, వనపర్తి పట్టణ ఫోటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గృహ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోండి

పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి ఈ నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకునేవారు ఈ నిబంధనలతో ధ్రువపత్రాలు అధికారులకు అందించాల్సి ఉంటుంది అన్నారు. స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపరు మహిళ పేరుపై ఉండాలి, కుల ధ్రువీకరణ, ఆదాయ, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, ఇంటి పన్ను రసీదు, లేక కరెంటు బిల్లు సంబంధించిన పత్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శికి, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్, టైపిస్టులకు అందించాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులు గృహ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ప్రజలు గృహలక్ష్మి పథకానికి మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .

గృహలక్ష్మి పథకానికి మహిళలు అర్హులు : ఎంపీడీవో. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మహిళా పేరుతో మంజూరు చేస్తారని ఇంటి నిర్మాణానికి కావలసిన ఖాళీ స్థలం లబ్ధిదారులు లేదా కుటుంబ సభ్యుల పేరున ఉండాలని లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని లబ్ధిదారులు అదే ప్రాంతానికి చెందిన వారై ఉండాలని ఓటర్ కార్డ్ లేదా ఆధార్ కార్డు కలిగి ఉండాలని ఒకటి ప్రకారం ఇదివరకు లబ్ధి పొందిన వారు అనార్హులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) సీఐ గా రవిపాల్

వనపర్తి రూరల్ : రాష్ట్రంలో జరిగినటువంటి సాధారణ బదిలీలలో వనపర్తి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ శ్రీనివాసచారి బదిలీ కావడంతో హైదరాబాద్ నుంచి వనపర్తికి రవిపాల్ మంగళవారం జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి కలిసి ఆమెకు పుష్పగుచ్చం అందజేశారు. గతంలో హైద్రాబాద్ నందు బేగంపేట్, చత్రినక, సీసీఎస్, హైద్రాబాద్ నందు విధులు నిర్వర్తించి ఇటీవలే సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది వనపర్తి జిల్లా సీసీఎస్, సిఐ గాబాధ్యతలు స్వీకరించారు.

ఎల్ఓసీ అందజేత



మదనాపురం : మదనాపురం మండలంలోని కొన్నూర్ తాండకు చెందిన బాలేష్ తండ్రి గొప్యా నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడికి హైదరబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికు మొర పెట్టుకున్నారు.వెంబడే స్పందించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా వచ్చిన నాడు లక్ష రూపాయల ఎల్ఓసీని మంగళవారము బాలేశ్ కుటుంబ సభ్యులకు అందజేసి బాదితుడికి మెరుగైన చికిత్స అందించాలని తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రహదారిపై ప్రమాదకరంగా 'విద్యుత్ స్తంభం '

నవతెలంగాణ-రేవల్లి



రేవల్లి మండలం నుంచి తల్పునూర్ గ్రామానికి వెళ్లే ప్రధానమైన రోడ్డు మార్గం నుంచి వెళుతున్న, మెయిన్ లైన్ విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు " కొత్త స్తంభాలు " పాతారు. కురిసిన భారీ వర్షాలకు ఒక విద్యుత్ స్తంభం రహదారిపై ప్రమాదకర స్థితిలో నిలబడి ఉంది. ఆ రహదారి పై స్కూల్ పిల్లలు బస్సులో వెళ్తు వస్తుంటారు. ఇది పాదాచారులపై పడితే ప్రాణ నష్టం కూడా జరుగుతుందని , విద్యుత్ స్తంభానికి ఎటువంటి విద్యుత్ వైర్లు కలెక్షన్ ఇంకా ఇవ్వలేదు కాబట్టి, పాలకులు ఈ సమయంలోనే ఆ స్తంభాన్ని సరి చేయగలరు అని వాహనదారులు గ్రామస్తులు తెలిపారు. లేకుంటే ముందు ముందు భారీ వర్షాలకు విద్యుత్ స్తంభం నేలపైకి వరిగి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కారం

పెబ్బేరు : బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కారమని తల్లిపాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వటం ప్రారంభించాలని తల్లిపాలకు మరో ప్రత్యామ్నాయం లేదని పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అన్నారు.మంగళవారం పెబ్బేరు పట్టణ పరిధిలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో పాల్గొని తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలిపారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,పిల్లలకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శైలజ కురుమూర్తి,మున్సిపల్ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, అంగన్వాడీ టీచర్లు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నూతన పారిశ్రామికులను ప్రోత్సహించాలి : కలెక్టర్



వనపర్తి : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేపారిశ్రామిక ఔత్సాహికులకు టీ.ఎస్. ఐ.పాస్ ద్వారా సకాలంలో అనుమతులు ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి టీ.ఎస్. ఐ పాస్ లో వచ్చిన దరఖాస్తులు ఆమోదాల పై నివేదికను చదివి వినిపించారు. ఈ త్రైమాసికంలో 44 దరఖాస్తులు రాగా వాటిలో ఇప్పటికే 35 దరఖాస్తులకు ఆమోదం తెలపడం జరిగిందని, 2 తిరస్కరణకు గురికాగా 4 దరఖాస్తులకు అభ్యంతరాలను దేవుని తరం జరిగిందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. మూడు దరఖాస్తులు ముందస్తుగానే ఆమోదం పొందినట్లు తెలిపారు . స్పందించిన కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖకు సంబంధించి అనుమతులు సకాలంలో మంజూరు చేసి పారిశ్రామిక ఔత్సాహికులకు ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అనంతరం టి ప్రైడ్ ద్వారా ఒక ఎస్సీ యూనిట్ కు రూ. 3,70,325 లు ఎస్సీ లకు 16 యూనిట్లకు రూ. 71,02,,985 లు, దివ్యాంగుల కోటాలో ఒక యూనిట్ రూ. 3,02,,750 ల సబ్సిడీలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దళిత బంధు ద్వారా జిల్లాలో వేల యూనిట్లు మంజూరు కానున్నాయని, వారిని నూతన పరిశ్రమలు నెలకొల్పే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో ఎలాంటి వ్యాపారాలు చేస్తే లాభదాయకంగా ఉంటుంది, ఇక్కడ లేని వ్యాపారాలను గుర్తించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అందుకు ముందుగానే ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ.ఎన్. పవార్, ఈ.డీ.ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి పరమేష్, ఆర్.టీ ఓ రామేశ్వర్ రెడ్డి, అగ్ని మాపక శాఖ నుంచి కే. చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

నవతెలంగాణ -వనపర్తి



తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి గారికి 10 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వనపర్తి మున్సిపల్ కార్మికులకు రెండు పూటలా డ్యూటీ పెట్టడం వల్ల పది కిలోమీటర్లు కార్మికులు నడవాల్సి వస్తుందని నాలుగు సార్లు తిరగాల్సి వస్తుందన్నారు. గతంలో వలె ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒక పూట డ్యూటీ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి,సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ప్రసంగిస్తూ గతంలో వలె ఒక పూట పెట్టాలని కార్మికులకు ఉండే స్థానిక సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య ,జిల్లా నాయకులు యాదగిరి ,మన్యం, మౌలాలి, కుమారు ,పద్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా ప్రజలను మోసం చేయలేరు '

నవ తెలంగాణ వనపర్తి రూరల్



సబ్ కాంట్రాక్టర్లను రియల్ ఎస్టేట్ వ్యాపారులను ముంచినట్లు జిల్లా ప్రజలను మోసం చేయలేరని జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ కాంట్రాక్టర్లను నిలువునా ముంచెత్తిన కాంట్రాక్టర్, నయా పైసా పెట్టుబడి లేకుండా రియల్ ఎస్టేట్ దందాలు చేసి పెట్టుబడి పెట్టిన వాళ్ళని ఇంటి చుట్టూ తిప్పించుకుంటూ ముప్పు తిప్పలు పెడుతున్న వాళ్ళు, ప్రభుత్వ ఆఫీసుల్లో పైరవీలు దందాలతో పైకొచ్చిన నాయకులు చాలా కాలం పాటు ప్రాతినిధ్యం వెలగబెట్టి ప్రజల మాట దేవుడెరుగు లని తెలిపారు. వెంట తిరిగిన కార్యకర్తల బతుకులు కూడా బాగు చేయని వారు ఇప్పుడు కాంగ్రెస్ లో కలిసివారితో జతకుడి నీతి వాక్యాలు వల్లిస్తూ తిరగడం విడ్డూరంగా ఉందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో కళ్లెదుట కనబడుతూ జరిగిన ,జరుగుతున్న అభివృద్ధిని కాదనలేని స్థితిలో రాబోయే ఎలక్షన్లలో ప్రజల ముందుకు వెళ్లడానికి తమ ముఖము చెల్లక, అభివృద్ధి పనుల కన్నా వ్యక్తిగత విమర్శలకే తావిస్తూ ఈ దయ్యాలు వేదాలు వల్లించడం ప్రారంభించాయని ఆయన అన్నారు.

గృహలక్ష్మి పథకం గడువు పది రోజులకు పెంచాలి : సీపీఐ(ఎం)



వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహలక్ష్మి పథకంపై దరఖాస్తులు కోరుతూ కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి మూడు రోజుల్లోనే దరఖాస్తు చేసుకోవాలనడం సరికాదని, పది రోజుల గడువు పెంచాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలు దరఖాస్తు చేసుకోవడానికి సమయం సరిపోదని, గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 18 వరకు పెంచాలని ఎండి జబ్బార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకానికి మూడు లక్షలు కాకుండా పెరిగిన సిమెంటు స్టీల్ ధరలకు అనుగుణంగా ఐదు లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ కోరుతోందన్నారు.

ఇజ్రాయిల్ దేశంలో పళ్ళ తోటలు, కూరగాయల సాగును పరిశీలన

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో తక్కువ పెట్టుబడితో మేలి రకం పండ్ల తోటలు, కూరగాయలు పండించేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయడానికి రాష్ట్రం నుండి 29 మందితో అధ్యయన కమిటీ ఇజ్రాయిల్ లో పర్యటిస్తుందని రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, వ్యవసాయ సహాయ కమిషనర్లు , జిల్లా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు కొంతమంది ఈ అధ్యయన కమిటీలో ఉన్నారు.. ఈ 29 మంది అధ్యయన బృందంలో వనపర్తి జిల్లా ఉద్యానవన అధికారి కె. సురేష్ ఎంపిక కావడం విశేషం.

'క్రీడలతో మానసిక ఉల్లాసం '



పెబ్బేరు : విద్యార్థినీ విద్యార్థులు క్రీడలతో మానసిక ఉల్లాసం పొందవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. మంగళవారం పెబ్బేరు పట్టణ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలో మోడల్ స్కూల్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 అండర్ 17 బాలబాలికల మండల స్థాయి కబడ్డీ క్రీడాపోటీలను ప్రిన్సిపాల్ లూయిస్ ఫాతిమా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్-పర్సన్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం,దృఢంగా ఏర్పడతాయని వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్-పర్సన్ అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రివ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పట్టణ పరిధిలోని క్యాంప్లో 10 ఎకరాల స్థలాన్ని మినీ స్టేడియం నిర్మాణం కొరకు మంజూరు చేసినందుకు గాను ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, జయరాములు, ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో నిప్పు..

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పురం గ్రామంలో ఆదివారం రాత్రి పెట్టిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనపై ఆత్మకూరు ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం బాలకృష్ణ పురం గ్రామానికి చెందిన దారపు అంజనేయులు తండ్రి చెన్నప్ప తన ఆటో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ముందు ఇంటి కాంపౌండ్ లో ఆపినట్లు అయితే ఆదివారం రాత్రి అందాజా అర్ధరాత్రి సమయంలో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు ఆటోకి పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు ఆటోకు అద్దాలు పగిలిన శబ్దం రావడంతో నేను వచ్చి చూడగా అప్పటికి ఆటో మంటల్లో ఉందని నీళ్ల తెచ్చి మంటలను నిలుపు దల చేసినట్లు ఇట్టి మంటలలో ఆటో నష్టపోయిందన్నారు. విలువ 30000 గా ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు.

పంట పొలాలకు రోడ్లు పర్మిషన్లు





రేవల్లి : గౌరిదేవి పల్లి గ్రామంలో నేడు గ్రామస్తులు పంట పొలాలకు మట్టి పర్మిషన్ రోడ్డు కార్యక్రమాలు చేపట్టారు. గతంలో మంత్రి నిరంజన్ రెడ్డికి పంట పొలాల కు వెళ్లడానికి ప్రధానమై రోడ్డు దారి లేనందున విషయం పై గ్రామస్తులు పంట పొలాలకు వెళ్లడానికి మంత్రి దీనిపై చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. మంత్రి నిరంజన్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులు మంత్రి నిరంజన్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలన ఉన్నప్పుడు రైతులు ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోకుండా వెళ్లిపోయేవారు అని తెలిపారు. ఇప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరి దేవపల్లి గ్రామం బాగా అభివృద్ధి చెందింది అని గ్రామస్తుల్ను తెలిపారు, మళ్లీ వచ్చే ప్రభుత్వంలో నిరంజన్ రెడ్డి గెలవాలని గ్రామస్తుల్ను తెలిపారు, దీంతో సర్పంచ్ పార్వతమ్మ కొత్త బాటల కోసం " మట్టి పర్మిషన్ రోడ్డు కార్యక్రమాలు " మొదలు పెట్టారు. పిల్లిగుండ్ల రోడ్డు రెండు కిలోమీటర్ల వరకు , లింగమోని రోడ్డు కిలోమీటర్ వరకు, మరో రోడ్డు కొరుపాల నుంచి గన్యాగుల దారికి ఒక కిలోమీటర్ వరకు రోడ్డు కార్యక్రమాలును చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతమ్మ భర్త " తిరుపతయ్య", ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, ముఖ్య నాయకులు శశిందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రం రెడ్డి, సురేందర్ రెడ్డి, బొందయ్య రామకృష్ణ, మహేష్, ప్రెసిడెంట్ రామకృష్ణ, నీలావర్ధన్, మాధవ్, యాతం మాసయ్య, కొరపాల కృష్ణ, శ్రీను, ఆంజనేయులు, రాజు, శంకర్, లక్ష్మయ్య వెంకటయ్య, మల్లేష్, బాలయ్య, సతీష్, వార్డ్ మెంబర్లు సత్యం, శంకర్, ఈర్ల రేణుక, భాగ్యమ్మ, సుగుణమ్మ, జి తిరుపతమ్మ, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జాతీయ నాణ్యత ప్రమాణ అధికారులు బృందం డాక్టర్ అశోక్, డాక్టర్ భావిన్ వగాడియా రెండు రోజులుగా పరిశీలించారు. బృందం వారు అందుతున్న ప్రస్తుతి విభాగం, జనరల్ చెకప్ విభాగం, వ్యాక్సినేషన్ సెంటర్ ,వ్యాధి నిర్ధారణ టెస్టుల విభాగంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్న విధానంను రికార్డును పరిశీలించారు. మంగళవారం రోజున బుద్దారం టీఎస్ డబ్ల్యూఆర్ ఎస్ స్కూలు ,చెన్నూరు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర బృందం వెంబడి డాక్టర్ ఇస్మాయిల్ . డాక్టర్ రాకేష్ రెడ్డి, ప్రోగ్రాం గురించి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఖైవీల్ మార్క్, సంజయ్, బాబునాయక్, క్వాలిటీ మేనేజర్ వైద్య సిబ్బంది, పాల్గొన్నారు .

ఐదు వేళ్లు ... ఐదు యేండ్లు

- కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



ఐదు వేళ్లు, ఐదు మేళ్లు అనే నినాదంతో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రజల ముందుకు వెళ్తున్నారు. ప్రజా సంక్షేమ అమలు ఎలా ఉంది. ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదురుకుంటున్నారు తధితర సమస్యలను తెలుసుకోవడానికి కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవెందర్‌రెడ్డి గ్రామాలలో ప్రజలను కలుసుకుంటున్నారు.. సోమ, మంగళవారాలలో ఆయన తన టీమ్‌తో జీడిపల్లి, తర్నికల్ తండా, తర్నికల్, రఘుపతిపేట, తుర్కలపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. వివిధ కారణాల చేత మృతి చెందిన వారి కుటుంబాలు రోడ్డున పడకుండా వారికి ఆర్థిక సహాయం చేస్తూ.. చేయూత అందిస్తున్నారు. రఘుపతిపేటలో కృష్ణమ్మ భర్త రామస్వామి ఇటీవల చనిపోయింది. ఆమెతో పాటు మరో మహిళలకు చిరు సహాయం అందజేశారు. తుర్కల పల్లి గ్రామంలో వృద్ధురాలు పిచ్చకుంట్ల బాలమ్మ ఇళ్లు లేక ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ.. ఆరు బయట పండు కోడానికి పార్టీ దృష్టికి తెచ్చారు. విషయం తెలుసకొన్న సుంకిరెడ్డి సొంతింటి నిర్మాణం చేసేందు ముందుకు వచ్చారు. ముగ్గు పోసి ఆర్థిక సహాయం అందజేశారు. వ్యక్తిగత సహాయంతో పాటు వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే.. ఐదు రకాల సహాయం అందిస్తామని ఆయన బరోసా కల్పిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ. 12 వందలు అయ్యింది. దీన్ని రూ. 5వందలకే అందజేస్తామని ప్రకటించారు. పేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తా మన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్లుతప్ప బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ గ్రామంలో డబల్‌బెడ్ రూములు నిర్మించి ఇవ్వలేదని గుర్తు చేశారు. మేము అధికారంలోకి రాగానే ఒక్కో ఇంటికి రూ. ఐదు లక్షలతో సొంతింటి నిర్మాణం చేసి ఇస్తామని బరోసా ఇచ్చారు. 9 రకాల పెన్షన్లు నెలకు రూ.4 వేలు ఇస్తామని తెలిపారు. ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. మహిళలకు తెలంగాణలో ఎక్కడ తిరిగినా ఆర్టీసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు రూ. 4 వేలు నిరుద్యోగ బృతి అందజేస్తామని చెబుతున్నారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల విక్రయం

పెబ్బేరు : హర్ ఘర్ తిరంగా 2.0 లో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టా ఫీసులో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు పెబ్బేరు సబ్ పోస్టు మాస్టర్ మహేష్ తెలిపారు. కావాల్సిన వారు పోస్టాఫీసుకు వెళ్లి రూ.25 చెల్లించి జాతీయ జెండాను కొనుగోలు చేయవచ్చన్నారు. పోస్టాఫీసుకు వెళ్లలేని వారు ఆన్‌లైన్ లో www.epostoffice.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 12వ తేదీ వరకు ఆన్ లైన్ లో బుకింగ్ తో జాతీయ జెండాను ఇంటి వద్దకే పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్దమందడి : హర్ ఘర్ తిరంగు 2.0 లో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో వనపర్తి హెడ్ పోస్టు ఆఫీస్ పరిధిలోని అన్ని పోస్టు ఆఫీస్ లలో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు వనపర్తి హెడ్ పోస్టు ఆఫీస్ ఐపీఓ అభినవ్ శర్మ మంగళవారం ఒక ప్రటకలో తెలిపారు. పోస్టు ఆఫీస్ సేవలు ప్రజలకు దగ్గరగా కావాలని ఉద్దేశంతో ఆయా పోస్టు ఆఫీస్ లోనే జాతీయ జెండాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు దగ్గరలోని పోస్టు ఆఫీస్ కి వెళ్లి రూ.25 లు చెల్లించి జాతీయ జెండాను కొనుగోలు చేయవచ్చన్నారు. పోస్టు ఆఫీస్ కు వెళ్లలేని వారు ఆన్లైన్ లో www.epostoffice.gov.in వెబ్సైట్ ద్వారా ఈ నెల 12వ తేదీ వరకు ఆన్లైన్ బుకింగ్ తో పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతు సంక్షేమమే లక్ష్యం : బీఆర్ఎస్ నేతలు

పెద్దమందడి : రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అండగా ఉంటున్నారని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజప్రకాశ్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల అభ్యర్థన మేరకు వ్యవసాయ పొలాల బాటలకు పెద్దమందడి మండలానికి రూ. కోటీ 35లక్షల 80 వేలు నిధులను వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుంచి మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. మండలం పరిధిలోని అల్వాల గ్రామానికి పెద్ద చెరువు అలుగు నుంచి ఏముకుంట లక్ష్మమ్మ పొలం వరకు ఒక కిలోమీటర్ బాటకు రూ. 25 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అమ్మపల్లి గ్రామపంచాయతీ బీటీ రోడ్ నుంచి గట్టు కాడి తాండ వరకు రోడ్డు కోసం రూ.12 లక్షలు, బలిజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎర్రకుంట కాల్వ నుంచి గజ్జలమ్మ కుంట వరకు మూడు కిలోమీటర్ల రోడ్డుకు రూ.24 లక్షలు, చిలక టోని పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాన్స్పర్ నుంచి శ్రీనివాస్ గౌడ్ పొలం వరకు రోడ్డు కోసం రూ.6లక్షలు, మద్దిగట్ల గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ రోడ్ నుంచి బుడల వెంకటయ్య భూమి వరకు రోడ్డుకు రూ. 4.8లక్షలు, మునిగిళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో కొండా రవి పొలం నుంచి బుగ్గపల్లి తండా వరకు రోడ్డు కోసం రూ.12 లక్షలు, మోజర్ల గ్రామం నుంచి చెరువు అలుగు వరకు రోడ్డు కోసం రూ.8 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. మోజర్ల నుంచి మణిగిల్ల శివారు వరకు 2.52 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు, పెద్దమందడి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ నుంచి వ్యవసాయ పొలాల రోడ్లకు రూ.24 లక్షలు మంజూరు చేశారని అన్నారు. ఈ విధంగా పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాలకు మొదటి విడతగా కోటి 35 లక్షల 80వేలు మంజూరు చేసినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, గొర్రెల కాపరుల సహకార సంఘం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, మణిగిల్ల ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, నాయకులు రాంరెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కి ఘన నివాళి

మదనాపురం : సామాజిక న్యాయం, తెలంగాణ సమగ్ర అభివృద్ధికై ప్రజా యుద్ధనౌక గద్దర్ అనేక పోరాటాలు చేశారని వనపర్తి జిల్లా ప్రజా నాట్యమండలి ఉపాధ్యక్షులు కొటకొండ వెంకటేష్ తెలిపారు. మంగళవారం మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో గద్దర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడారు. మలిదశ ఉద్యమంలో ప్రజా కళాకారుడిగా, రచయితగా ఎన్నో పాటలు రాసి ఆట పాటల ద్వారా అలరించిన గద్దర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చేత గొప్ప పేరు తెచ్చుకున్నారని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వరకు ఎన్నో వేదికలపై పలు రూపాలలో అందరిని ఆకట్టుకున్నారన్నారు. మహాజన పాదయాత్రలో ఆట,పాట, టీమాస్ వేదికలో బీఎల్ఎఫ్ పాటలు పాడారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చెన్నయ్య, లక్ష్మన్న, మనివర్ధన్, బీఎస్పీ నాయకులు రాములు, బాలయ్య, చెన్నయ్య, శ్రీనివాసులు, రాజన్న,మన్యం తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాప్ టెండర్లకు గడువు 15రోజుల ముందు..!

• గృహలక్ష్మికి మాత్రం మూడు రోజులేనా..?

కొల్లాపూర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు కేవలం మూడు రోజులు మాత్రమే ప్రభుత్వం గడువు ఇచ్చిందని ఆ గడువును నెల రోజులపాటు పొడిగించాలని కేవీపీఎస్ కొల్లాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ మండల కేంద్రంలో దళిత వాడలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారు. వారు మీసేవ కేంద్రాలలో కులము ఆదాయము పొజిషన్ సర్టిఫికెట్ బ్యాంక్ అకౌంట్ లాంటి సర్టిఫికెట్లు జమ చేసి దరఖాస్తు చేసుకో వాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన విధించింది. కానీ ఏ ఒక్కరితో కూడా ఇప్పటి కిప్పుడు ఇన్ని సర్టిఫికెట్లు లేవని అన్నారు. ప్రస్తుతం వాటిని జమ చేసుకో వడానికి కనీసం వారం రోజుల సమయం పడుతుందన్నారు. గడువు తక్కువగా ఉండడంతో అనేకమంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోకుండా నష్టపోతార న్నారు. నిజమైన పేదలకు ఈ పథకం వర్తించకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల స్వచ్ఛత అభివృద్ధికి పాటుపడాలి : ఎంపీపీ

తెలకపల్లి : గ్రామాల స్వచ్ఛత అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ జడీటీసీ సుమిత్ర, ఎంపీపీ విజయనిర్మల, ఎంపీడీవో భాస్కర్, ఉప తహల్దార్ లక్ష్మణ్, ఎంపీఓ వెంకట్, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

కల్వకుర్తి : ఎలాంటి అనుమతి లేకుండా దుందుభి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి అనుమతి లేకుండా దుందుభి వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్ళి ఐదు ట్రాక్టర్లతో పాటు ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడవద్దంటూ పలుమార్లు హెచ్చరించినప్పటికీ కొంతమందిలో మార్పు రావడంలేదన్నారు. దుందుభి వాగు పరిసర గ్రామాలలో ప్రతిరోజు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రమాదాలను అరికట్టెందుకు తెల్లరంగు పెయింట్

తిమ్మాజీపేట : తిమ్మాజీపేట నుండి జడ్చర్లకు వెళ్లే ప్రధాన రహదారిలో వుండే మామిడి చెట్ల తండా దగ్గర ఉన్న స్పీడ్ బ్రేకర్ దగ్గర రోడు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఎస్సై భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు స్పీడ్ బ్రేకర్‌కు తెల్లరంగు పెయింట్‌ను పోలీస్ సిబ్బంది వేశారు. దీంతో వాహనదారులు, పోలీస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలస్వామి, చైతన్య, వంశీ ఉన్నారు.

చార్మినార్ జోన్ ఎస్సైగా నల్లమల్ల బిడ్డ



అచ్చంపేట రూరల్ : కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నల్లమల్ల బిడ్డ నిరూపించింది. నిరుపేద కుటుంబంలో జన్మించి అకుంఠిత దీక్షతో తర్ఫీదు పొంది లక్ష్యాన్ని సాధించింది. నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాధవానిపల్లె గ్రామ వాసిని మాదాని సంధ్య ఇటీవలే విడుదలైన ఎస్సై పోస్టులో ఆమె ఎంపిక అయ్యారు. గ్రామంలో చిన్నపాటి వ్యవసాయంతో పాటు హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పని చేసుకుని జీవించే మాదాని మల్లయ్య, పుష్పమ్మ దంపతుల కుమార్తె అయిన మాదాని సంధ్య చార్మినార్ జోన్ లో ఎస్సైగా ఎంపికయింది. తండ్రి మల్లయ్య హైదరాబాదులో కార్ డ్రైవర్‌గా పని చేస్తూ బిడ్డను బీఎస్సీ కంప్యూటర్స్ సైన్స్ చదివించాడు. కూతురును ఎలాగైనా ఎస్సై చేయాలని తలంచి కోచింగ్ ఇప్పించాడు. ఎస్సై పరీక్ష రాసి చార్మినార్ జోన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగం సాధించింది. కష్టంతో కాదు ఇష్టం తో చదివితే ఏ ఉద్యోగమైన సాధించవచ్చని, తన తల్లిదండ్రులు ప్రోత్సహించా రని ఆమె తెలిపారు. నిరుపేద విద్యార్థులను ఆదుకోవడం తోపాటు, సమాజ ప్రగతి కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఎస్సైగా ఎంపిక కావడంత పట్ల ఆమె తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మాధవానిపల్లి గ్రామస్తులు కూడా ఇప్పటివరకు గ్రామంలో 35మంది పోలీసులు ఉన్నారు. కానీ ఎస్సైగా సంధ్య తొలిసారి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

సైనికులకు ఆత్మీయ బంధనం రక్ష

తెలకపల్లి : దేశ రక్షణ చేస్తున్న భారత సైనికులకు ఆత్మీయ బంధం భారత మహిళల రక్ష బంధన్ అని సీఎల్ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ మర్యాద ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం విద్యాసంస్థ విద్యార్థులు రాఖీ పౌర్ణమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైనికులకు రాఖీలు పంపేందుకు సీఎల్ఆర్ విద్యాసంస్థ విద్యార్థులు 350రాఖీలను వారికి అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ ఎస్.సందీప్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్రో నుండి వచ్చిన ప్రశంసా పత్రం

కందనూలు : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) శ్రీహరికోట వారు గత నెల 19వ తారీఖు నుంచి 23వ తారీకు వరకు అంతరిక్ష పరిశోధన గురించి ఉపగ్రహాల తయారీ రాకెట్లు ప్రయోగించే విధానం గురించి వాటి అనువర్తనాల గురించి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు కే.సురేష్ బాబు శిక్షణలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇస్రో నుండి వచ్చిన ప్రశంసా పత్రం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు అందించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజు, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్లు శెట్టి, ఉపాధ్యాయులు మురళి పాల్గొన్నారు.


ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా నేరం

• సీనియర్ సివిల్ జడ్జి సబిత



కందనూలు : ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలతో పాటు యావజ్జీవ కారాగార శిక్ష ఉంటుందని, వైద్య విద్యార్థులు చట్టాన్ని తెలుసుకొని తదనుగుణంగా మసులుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. మంగళవారం జిల్లా లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలపై జిల్లాకేంద్రంలోని మెడికల్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సుగుణ, భరత్‌కుమార్ రెడ్డి, న్యాయవాదులు మధుసూదన్ రావు, శ్యాంప్రసాద్ రావు, సత్యనారాయణ, రామ చంద్, శ్రీరామ్, ఆర్యన్, కోర్ట్ సిబ్బంది, కేశవరెడ్డి, దేవకి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి నా వంతు కృషి చేస్తా : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే వారి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సీడీపీఓ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల ద్వారానే పోషక ఆహార అందిస్తూ గర్భిణీలను తమ ఆడపడుచుగా అంగన్వాడీ కేంద్రాలు వారి యొక్క యోగక్షేమాలను చూస్తూ వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పనిచేయడం అభినందనీయమన్నారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం అచ్చంపేట నియోజకవర్గంలో నా వంతు సహకారం అందిస్తానని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అధికారులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం గడువు పెంచాలి : సీపీఐ(ఎం)

కందనూలు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మీ పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు కేవలం 3రోజులు మాత్రమే ప్రభుత్వం గడువు ఇచ్చిందని ఆ గడువును నెల రోజులపాటు పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోనిఏవోకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి నెలరోజుల గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, నాయకులు శివ, తదితరులు ఉన్నారు.

పతకాలు సాధించిన కందనూలు క్రీడాకారులు



కందనూలు : హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం నిర్వహించిన 2వ నేషనల్ జావెలిన్ డేను పురస్కరించుకొని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100మీటర్లు, 400మీటర్లు, జావెలిన్ త్రో ఈవెంట్లను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. మెన్ కేటగిరీ 400మీటర్ల పరుగు పందెంలో కేతావత్ ఉమాపతి కాంస్య పతకం సాధించాడు. అలాగే అండర్-16 బాలికల 400మీటర్ల పరుగు పందెంలో ముడావత్ మనీషా కాంస్య పతకం సాధించింది. రాష్ట్రస్థాయి పోటీలల్లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మీ, బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఇబ్బందుల్లో ఉన్న వారికి సుంకిరెడ్డి అండ..!



కల్వకుర్తి టౌన్ : ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి అండగా నేనున్నానంటూ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు వస్తున్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన ఇటీవల కాంగ్రెస్‌లో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. గత రెండు రోజులుగా కల్వకుర్తి మండలంలో పర్యటిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నారు. మంగళవారం రఘుపతిపేట, తుర్కలపల్లి గ్రామాలలో పర్యటించిన ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తుర్కలపల్లి గ్రామంలో నిరుపేద మహిళ సొంతింటి కల నెరవేర్చడానికి ఆయన ఆర్థిక సహాయం అందించి, ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. రఘుపతిపేటలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి 25మందికి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి అండగా నేనున్నానని భరోసా కల్పించారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలతో ఆయన నియోజకవర్గ ప్రజలలో మంచిపేరు సంపాదించారు. నియోజకవర్గ ప్రజలకు గూడు, కూడు, గుడ్డ కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నానని ఆయన తెలిపారు.

స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్



కందనూలు : జిల్లా ప్రజలందరిలో దేశభక్తి భావాలు రేకెత్తించేలా పంద్రాగస్టు వేడుకలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వివిధ శాఖల జిల్లా అధికారులను నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ రెవిన్యూ కె.సీతారామారావు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై సంబందిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నామన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం నియమించే ముఖ్యఅతిథి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సందేశాన్ని ఇస్తారని ఆయన తెలిపారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు కనువిందు చేసే రీతిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దేశ భక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. శకటా లను ఓవరాల్‌గా జిల్లా అధికారులు పర్యవేక్షించా లన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వ్యవసా యం, డీఆర్‌డీఏ, వైద్యం, అటవీ, ఐసీడీఎస్, ఎస్సీ కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంక్షేమ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాట్లు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా, అందరిని ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అన్ని సంక్షేమ ప్రభుత్వ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిపై ముఖ్యఅతిథి సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని, 9వ తేదీ సాయంత్రంలోగా అందజేయా లని సీపీఓను ఆదేశించారు. మైక్‌సౌండ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని డీపీఆర్ఓ ఆదేశించారు. అతిథులు, విద్యార్థులు హాజరైన అందరికీ స్నాక్స్, వాటర్ బాటిల్స్ అందజేయాలన్నారు. సమీక్ష లో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్‌డీ నరసింహ చారి, నాగర్‌కర్నూల్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, సీ-సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

నిర్మాణ పనులను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

• అదుపులోకి తీసుకున్న పోలీసులు



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న దుకాణాల సముదాయ నిర్మాణాన్ని అడ్డుకొని గేటు ముందు బైఠాయించిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలలోకెళ్తే అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాలుగు దుకాణ సముదాయాల నిర్మాణాన్ని మండల పరిషత్ అధికారులు నిర్మిస్తున్నారు. ఇట్టి నిర్మాణానికి అనుమతులు లేవని, కోర్టు కేసులో ఉందని, అక్కడ ఉపాధి పొందుతున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలంటూ, వెంటనే నిర్మాణపు పనులను ఆపాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట కాంగ్రెస్ ఆధ్వర్యంలో గేటు ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. అదే సమయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశము జరుగుతున్నందున అచ్చం పేట ఎస్సై గోవర్ధన్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వచ్చి ఎంత వారించిన వినకపోవడంతో వారిని బల వంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ గౌరీశంకర్, మాజీ ఎంపీపీ రామ నాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు కటకం రఘురాం, లచ్చునాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

అన్ని అనుమతులతోనే నిర్మిస్తున్నాం..

కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న ఆరోపణలో నిజం లేదు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకే నిర్మాణం చేస్తున్నాం. నిర్మాణం పూర్తయ్యాక నిబంధనల మేరకు టెండర్ల ద్వారా అధిక మొత్తానికి వేలం పాట పాడిన వారికి దుకాణాలు కేటాయిస్తాం. దుకాణాల నిర్మాణం చేపట్టుతున్న భూమి సర్వే నెంబర్ 383/ఆ, 13గుంటల విస్తీర్ణం మండల పరిషత్ ఆధీనంలో ఉంది. దానికి సంబంధించిన పహాని, దస్తావేజులు తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నాయి. భూమి మాదని పెద్ది రాజగోపాల్ చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు. వారి ఆరోపణలో సర్వేనెంబర్ 383/ఏ, 24గుంటల విస్తీర్ణములో నిర్మాణం ఆపాలని మాత్రమే అభ్యంత రం వ్యక్తం చేశారు. అది మా పరిధిలో లేదు. అందు లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు.

-ఎంపీడీవో మధుసూదన్ గౌడ్

పోలీస్ స్టేషన్‌కు తరలించడం అక్రమం..

అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న దుకాణాల సముదాయము అధికార పార్టీ ఎంపీపీ కేవలం తీర్మానం ఆధారంగా నిర్మాణం చేస్తున్నారు. అక్కడ జీవిస్తున్న వారికి మొదటిగా ప్రాధాన్యత ఇవ్వాలి.

-గౌరీ శంకర్, కౌన్సిలర్

తలకిందులుగా స్కూల్ స్వీపర్లు నిరసన



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్‌లో తలకిందులుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా కోశాధికారి అర్జున్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో 42 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల తీవ్రమైన అవస్థలు పడుతున్నామన్నారు. దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం నాయకులు మామదల్లి రామస్వామి, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, అలివేలమ్మ రామలక్ష్మమ్మ అర్థారళి, నారాయణ, ఈశ్వరమ్మ, రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ మొండి వైఖరి వీడాలి : సీఐటీయూ



కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె విషయంలో సీఎం కేసీఆర్ మొండి వైఖరి విడనాడి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 34వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంజనేయులు దీక్ష శిబిరాన్ని సందర్శించి ప్రసంగించారు. పంచాయ తీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాల ని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించడం సరైంది కాదన్నారు. పంచాయతీ కార్మి కుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసా గిస్తామన్నారు.



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయ తీ కార్మికులు 34రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వా నికి చీమకుట్టినట్లేనా లేదని కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ విమర్శించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల నాయకులు శ్రీకృష్ణ, చంద్రయ్య, బత్తిని లక్ష్మి ఈశ్వరయ్య, రామ స్వామి, చెక్కర్ల ఈశ్వరయ్య, పెంటమ్మ, అమ్ములమ్మ, చెన్నమ్మ, ఎల్లమ్మ, నరసింహ, పద్మ కురుమయ్య, దేవమ్మ, జామ్ లక్ష్మి పాల్గొన్నారు.


కోడేరు : మండల కేంద్రంలో జులై 6 నుంచి జరుగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా 34వ రోజు కోడేరు మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె లో పాల్గొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి : సీఐటీయూ



కందనూలు : వైద్యరంగంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహించారు. అనంతరం భోజనాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా 25ఏళ్లుగా వైద్యరంగంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఏఎన్ఎంలకు కనీస వేతనాలు అమలు చేయక కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి కష్టపడ్డ ఏఎన్ఎంలు ప్రాణాలు కోల్పోయిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న 50లక్షల ఇన్సూరెన్స్ ఎవరికీ ఇవ్వలేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వైద్యరంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని ఎన్నో సందర్భాల్లో మాటిచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు కనీస వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న ఏఎన్ఎంలకు కనీస వేతన ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేదంటే ఈనెల 15 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గీత, సుగుణ, కృష్ణవేణి, హైమావతి, నాగమణి, శిరీష, బాలమణి, పుష్ప, పరిమళ, జ్యోతి, అనురాధ, మంజుల, స్వప్న, లక్ష్మీ, నారాయణమ్మ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



కందనూలు : జిల్లాలో విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎం.తారాసింగ్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు నెలల క్రితం సంక్షేమ గురుకుల హాస్టల్‌కు పెంచిన మెజార్జీలు 15రోజుల క్రిందట అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించిన ఇప్పటివరకు జీవో కాపీ ఇవ్వకుండా ఏ విధంగా విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందిస్తారని మండిపడ్డారు తక్షణమే అనుగుణంగా 2500 మెస్ చార్జీలు పెంచాలి సంక్షేమ హాస్టల్స్ గురుకులాలు సొంతభవనాలు నిర్మించాలన్నారు. చాలావరకు జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో గదుల్లో విద్యార్థులు చదువుకుంటున్న కనీసం ప్రభుత్వం పట్టించు కోకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లా కేంద్రంలో శిథిలా వ్యవస్థలో ఉన్న జూనియర్ కళాశాలకు సొంత భవనం తక్షణమే నిర్మించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రామకృష్ణ, జిల్లా నాయకులు తరుణ్, రవి, సుల్తాన్, వివేక్, నాగరాజు, వంశీ, దిలీప్, శివనాయక్, గోవర్ధన్, భాను, మంజు, కార్తీక్ పాల్గొన్నారు.

అచ్చంపేట ప్రజలకు చేరువలో వైద్య సేవలు : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట నియోజకవర్గ ప్రాంత ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 7నూతన అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభించి, ప్రధాన రహదారి గుండా ఎన్టీఆర్ స్టేడియం వరకు స్వయంగా అంబులెన్స్ ను నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి అత్యధిక నిధులను కేటాయించి బడుగు, బలహీన వర్గాల ప్రజల వైద్యం కోసం ఎలాంటి ఆందోళన చెందకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ ఆధ్వర్యంలో వైద్య విధాన పరిషత్ అచ్చంపేట పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరిగిందని, అవసరమైన సదుపాలను మరింత మెరుగుపరచడానికి నా వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, నాయకులు అమినోద్దిన్, రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

పూర్వ విద్యార్థి సహకారంతో పాఠశాల బాట

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరా దేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పాఠశాల లోపలికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్న రహదారి గురించి విద్యార్థులు గణిత ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌కు చెప్పగా తన మిత్రుడు, పాఠశాల పూర్వ విద్యార్థి అయిన కృష్ణతో చెప్పడంతో పాఠశాల విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్న బాటను మరమత్తు చేయించారు. దీంతో పూర్వ విద్యార్థి కృష్ణను ఉపాధ్యాయులు అభినందించారు.

బుడ్డయ్య భౌతికాయానికి నివాళులు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోని బోయలపల్లి గ్రామానికి చెందిన బుడ్డయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించాడు. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ మృతుని ఇంటికి చేరుకొని బుడ్డయ్య భౌతికాయానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన మండల మాజీ విద్యాధికారి అన్నలదాస్ నరసింహ మాతృమూర్తి అన్నలదాస్ కిష్టమ్మ సోమవారం మృతి చెందారు. మంగళవారం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతారావు వారి ఇంటికి వెళ్లి కిష్టమ్మ భౌతికాయానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళులు



తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గొంతుక ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణా నికి చింతిస్తూ తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పక్షాన మంగళవారం అంబేద్కర్ విగ్రహం ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, మండల యూత్ అధ్యక్షుడు కాళ్ల వరుణ్‌కుమార్, నాయకులు రావుఫ్, దేవస్వామి, హర్షవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాధవులు, లక్ష్మయ్య శ్రీశైలం, వెంకటయ్య, వెంకటేష్, ఆంజనేయులు, రమేష్ నాయక్, బాలస్వామి, లచ్చిరాం, శ్రీను, బాబా షఫీల్లా, సిద్దు, జనార్ధన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..

మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కర్రే బాలయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలి

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి పాల్గొని మాట్లాడారు. బీసీ సామాజిక వర్గానికి సంబంధించి జనాభా తమాషా ప్రకారం మేమెంతో మాకు అంత వాటా అంటూ ఓట్లు మనవే సీట్లు మనవే అనే సిద్ధాంతంతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, శంకర్ యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు శంకర్ యాదవ్, కృష్ణ యాదవ్, చలమల నాగరాజు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాము, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

సదస్సులను జయప్రదం చేయండి : ఎమ్మార్పీఎస్

తిమ్మాజిపేట : కొల్లాపూర్ నియోజకవర్గంలో ఈ నెల 16న జరిగే జిల్లా సన్నాహక సదస్సును, అలాగే ఆగస్టు చివరి వారంలో హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కరిగళ్ల దశరథం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఒత్తిడి పెంచి షెడ్యూలు కులాల రిజర్వేషన్ల వర్గీకరణ 29ఏళ్ల సుదీర్ఘ కల సాధించుకోనుటకు హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభకు ప్రతి ఇంటికి తాళంవేసి లక్షలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బల్ నాగయ్య, టి.జంగయ్య తదితరులు ఉన్నారు.

'ప్రజా సంక్షేమానికి మనమందరం బాటలు వేద్దాం'



అచ్చంపేట రూరల్ : ప్రజా సంక్షేమానికి మనమందరం బాటలు వేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామాలు, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి అందుబాటులో ఉండి సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు, పట్టణాలు అభివృద్ధిని సాధిస్తూ ఆదర్శ గ్రామాలుగా కేంద్ర ప్రభుత్వంచే అవార్డులను అందుకోవడం గొప్ప శుభపరిణామం అని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, సింగిల్ విండో చైర్మెన్ రాజిరెడ్డి, నాయకులు లోక్యానాయక్, రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జంతు శాస్త్రంలో కోదండరాములుకు డాక్టరేట్

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఎల్.కోదండరాములుకు జంతుశాస్త్రంలో డాక్టరేట్ లభించింది జంతుశాస్త్ర విభాగంలో ఔషధ పరిశ్రమ ఉత్పత్తులలో వానపాము యొక్క పాత్ర అనే అంశంపై డాక్టర్ కునావర్ దిలీప్, ప్రతాప్‌సింగ్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను హర్యాన రాష్ట్రంలోని నీలం యూనివర్సిటీ జంతుశాస్త్రంలో డాక్టరేట్ పట్టాను అందించింది. ప్రస్తుతం కోదండరాములు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా, అధ్యాపకులు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

9న మహాపడావు

కందనూలు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జరిగే మహా పడావు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఐక్య కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. సమవావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శంకర్, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తైలి శ్రీనివాసులు టీఎన్‌టీయూసీ జిల్లా నాయకులు బాలకృష్ణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, రామకృష్ణ, కృష్ణ, కాసిం, కృష్ణయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

ముక్కిడిగుండం గ్రామంలో గద్దర్‌కు నివాళి

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామంలో ప్రజాయుద్ధం నౌక గద్దర్‌కు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బస్టాండ్ ఆవరణలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శారద లోకేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలపీరు, గిరిజన సంఘం తాలూకా అధ్యక్షుడు సభావత్ అశోక్, శివకుమార్, మిత్ర యువజన సంఘం నాయకులు కదిరే వెంకట్ యాదవ్, చింతలపల్లి ప్రకాష్ యాదవ్, ఎత్తం రాజమౌళి, శంకర్ నాయక్, లచ్చిరాం పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
బుధవారం 9 ఆగస్టు 2023



బకాయి వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి
- మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతి



జోగులాంబ గద్వాల : గద్వాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆఫీసు సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ వర్కర్స్ , ఎలక్ట్రిషన్ సిబ్బందికి గత రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు.మంగళవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ చైర్మన్ బీ ఎస్. కేశవ్, కమిషనర్ నరసింహులుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జూన్, జులై నెలలకు సంబంధించి వేతనాలు బకాయి ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే 9 నెలలుగా పీఎఫ్ డబ్బు లు కార్మికుల ఖాతాలో జమ చేయడం లేదని. ఈఎస్ఐ కూడా మూడు నెలలుగా బకాయి ఉన్నదని బకాయి ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు అందించే దుస్తులు, సబ్బులు, నూనెలు ఇవ్వడం లేదని వాటిని వెంటనే కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రెండు నెలల బకాయి వేతనాలు , బకాయిలో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐలను వెంటనే జమ చేయాలని, దుస్తులు, సబ్బులు, నూనెలను అందించడంతో పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాజేష్, ప్రధానకార్యదర్శి ఆటో నరసింహులు,నాయకులు శివ, మౌలాలీ, శ్రీనివాసులు,రవి,లక్ష్మిదౌలమ్మ, బుచ్చమ్మ, సీతమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం



ఊట్కూర్ : జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా మంగళవారం మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో మక్తల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి , చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ గట్టు మండల ఇన్‌చార్జి బల్గెర ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఇందువాసి గ్రామంలో నూతనంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్య అతి థిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మానుయేలు హాజరై మాట్లాడుతూ ఎస్సీ కులంలో 59 ఉపకులాల ప్రజలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలంటే అది ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారానే సామాజిక న్యా యం జరుగుతుందని అన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమో దం అయ్యేవరకు ఎమ్మార్పీఎస్ జెండాను, ఉద్యమాన్ని తమ భుజస్కంధాలపై మోయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందువాసి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా శాంతప్ప, కార్యదర్శిగా భాస్కర్, కమిటీ సభ్యులుగా మార్కు, ఆదాం, ఆరోన్, సుమన్, భేదమయ్య ముద్దన్న, రవి, నెమలి యేసు, ఆనంద్, దేవదానం(దబ్బన్న)లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : పీడీఎస్‌యూ



మల్దకల్ : కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు తిరుమల్ సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్‌యూ బృందం మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలను పరిశీలించింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు మాట్లా డుతూ బాత్రూమ్‌లు లేక నానా.. అవస్థలు పడుతున్నారన్నారు. కళాశాల అవరణలో పిచ్చి మొక్కలు, జమ్ము మొలవడంతో అరచేతిలో ప్రాణాలు పెట్టు కొని చదువు కోవాలసిన పరిస్థితి నెలకొందన్నారు. కళాశాల సమస్యలు వెం టనే పరిష్కరించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కే. తిరుమల్, శివ, కళాశాల అధ్యక్షులుగట్టు రాయుడు,ప్రధాన కార్యదర్శిశివ కృష్ణ, రవి, సతీశ్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



మల్దకల్ : మండలంలోని అమరవాయి, మల్లెందొడ్డ గ్రామాలలో మంగళవారం పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా అమరవాయి సర్పంచ్ పద్మమ్మ మాట్లాడుతూ పశువులకు గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందస్తుగా నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 362 తెల్లపశువులకు , 96గేదెలకు టీకాలు వేసి, నట్టుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది కే. వెంకటేశ్వర్లు, రాఘవేందర్ జె వీ ఒ, రాజేంద్ర వీఏ, అర్జున్ సింగ్ వీఏ, రామాంజనేయులు ఓఎస్, మధు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

జోగులాంబ గద్వాల : సొంతంగా ఇంటి జాగా ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10లోపే దరఖాస్తు చేసుకోవాలని విధించిన గడువును నెలరోజులకు పొడిగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక కారణాలతో పనిచేయక పోవడంతో ఈ గడువు సరిపోకపోవడంతో కొంతమంది అర్హులు ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు.అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శ కంగా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అర్హులందరికీ గృహలక్ష్మి పథకంలో అవకాశం కల్పించాలని కోరారు.

7వ వార్డులో పారిశుద్ధ్య పనులు



నారాయణపేటటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డులో మంగళవారం వార్డ్ కౌన్సిలర్ ఎండీ సలీం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. వార్డులో మురికి కాల్వలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మురికి కాల్వల్లో మురికి నీరు నిల్వ ఉండి దోమలు వ్యాపిస్తుండడంతో వార్డులోని అన్ని మురికి కాల్వలను శుభ్రం చేయించడం జరుగుతుందని వార్డ్ కౌన్సిలర్ తెలి పారు. వారం రోజుల పాటు వార్డులోని అన్ని కాలనీలలో బ్లీచింగ్, ఫాగింగ్ చేయడంతో పాటు పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు గురి కాకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోఎతంతంతంతంతంతాలని వార్డ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ జవాన్ సతీష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే





జోగులాంబగద్వాల : పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మల్దకల్, గార్లపహాడ్ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చే రారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నేడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా ప్రతి ఇంటికి సంక్షేమ పథ కాలను అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. మల్దకల్ మండల బీజేపీ ఎంపీటీసీ లక్ష్మన్న ఆధ్వర్యంలో ఆనంద్, సంజీవులు ,దేవరాజు, జయన్న, రాజు , మల్దకల్ మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన బీజేపీ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి , జనార్ధన్ రెడ్డి, గోవింద్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు పాంటన్న ఏసన్న హనుమన్న, రంగన్న, మహేష్, దేవరాజు, ఆనంద్ , నర్సింహులు ,కొండవీటి ఓబులేసు రాజు , డేవిడ్, నరేష్ బంటి చిన్న తిమ్మప్ప రాజేష్, బుచ్చన్న యువసేరత్నం మహేష్ విజయ్ జయరాములు ప్రభుదాస్, మోహన్ రాజు, ప్రభాకర్ ,తిమ్మప్ప, తిమోజి , సత్తన్న, కృష్ణన్న రాజు , సురేష్ ,బుజ్జన్న ,ప్రభుదాసు, తిరుమలేశు, మోహన్ , ఆంజనేయులు , కర్రెప్ప, ఓబులేష్‌లతో పాటు మరో 50 మంది మల్దకల్ మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. గార్లపాడు గ్రామం నుంచి బీజేపీ , కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరారు.ఎర్రన్న, నల్లన్న ,కుమ్మరి గోపాల్, శ్రీనివాస్ గౌడ్, కిష్టన్న, నరసింహ చారి , ఈదన్న గౌడ్, శివ గౌడ్, పూల రంగన్న ట్రైలర్ , నర్సింహులు, తిరుమలేష్ గౌడ్ , నరసింహులు, శాం తినగర్ నర్సింహులు , రా ముడు, నర్సింహులు, రామచంద్రన్న, నారాయణ, రాముడు,కుమ్మరి జయన్న , రామాంజనేయులు, కరుణా కర్‌రెడ్డి ,బజారన్న, ఆంజ నేయులు, చిన్న నర్సింహులు , రామన్‌గౌడ్, వీరేష్‌గౌడ్ చిన్న నరసింహులు ఆంజ నేయులుతో పాటు మరి కొంత మంది గులాబీ పార్టీలో చే రారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటన్న, సర్పంచులు యాకోబు, జమ్మన్న, బీఆర్ఎస్ నాయకులు చక్రం రెడ్డి, అజయ్, చంద్ర శేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్ మధు నాయకి, గోవి ందు, పరశురా ముడు, ప్రభాకర్, అమృత్, బద్రి, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ , బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జీ నిర్మాణ పనుల పరిశీలన ..

గద్వాల పట్టణం పాత హౌసింగ్ బోర్డ్ కాలనీ కృష్ణానదికి వెళ్లే దారిలో జూరాల కుడికాల్వపై నిర్మిస్తున్న బ్రిడ్జీ నిర్మాణం పనులను మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించ్చారు. బ్రిడ్జీ నిర్మాణం పనులు నాణ్యతగా చేపట్టాలని, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, సర్పంచ్ వాసు, బీఆర్ఎస్ నాయకులు భగీరథ , వంశీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల : సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలంలోని వివిధ గ్రామా లకు సంబంధించిన, గట్టు మండలంలోని ఇందువాసి గ్రామ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైనదని అన్నారు. పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయ నిధి ద్వారా 50శాతం డబ్బులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మల్దకల్ మండల అధ్యక్షుడు వెంకటన్న, సర్పంచ్ యాకోబు, ఎంపీటీసీలు లక్ష్మన్న, తిమ్మప్ప, బీఆర్ఎస్ నాయకులు చక్రం రెడ్డి, అజయ్, నరసి ంహారెడ్డి, అమృత్, తిమ్మారెడ్డి, ప్రభాకర్ , నాయకులు కార్యకర్తలు యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు





మల్దకల్ : మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం జోగులాంబ జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. కుషా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, శేష వస్త్రంతో న్యాయమూర్తిని చింతరేవుల ఈవో కవిత ఘనంగా సన్మానించారు.అలాగే గద్వాల ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన చంద్రకళ మల్దకల్ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్డీఓకు ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రవి, రమేష్ ,దీరేంద్ర దాస్‌లు స్వాగతం పలికి ఆలయంలో పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఆర్డీవోను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ మల్లెం దొడ్డి కృష్ణారెడ్డి , ఎంపీపీ రాజా రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు, చింతరేవుల ఈవో కవిత, పద్మా రెడ్డి, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం

- సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాల నాయకులు



జోగులాంబగద్వాల : కార్మిక హక్కులను కాపాడుకుందాం అని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం ఆగస్టు 9. 10వ తేదీలలో జరుగు దేశవ్యాప్తంగా నిర్వహించనున్న మహాపడావు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా ,ఉద్యోగ వ్యతిరేక విధానాలు తో పాటు దేశ సంపదను వనరులను పెట్టుబడుదారుల కట్టపెట్టే దుర్మార్గమైన ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తుందని అన్నారు. దీంతో నిరుద్యోగం , ధరల పెరుగుదల , వ్యవసాయ రంగం సంక్షోభం , కార్మిక హక్కులు కాలరాయడం , పౌర హక్కులు , స్వేచ్ఛ , సమానత్వంపై దాడి, మహిళలకు రక్షణ లేకుండా పోవడం , రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడడం లాంటివి జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటు తమ రాజకీయ స్వలాభం కొరకు జాతీయ భావాల పేరుతో మతాల మధ్య విధ్వంసకర వినాశనానికి ఉసుగల్పుతోందని అన్నారు. దేశంలోని కార్మిక హక్కుల పరిరక్షణకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆగస్టు 9, 10 రెండు రోజులపాటు మహా పడావు పేరుతో నిరసన కార్యక్రమాలకు జాతీయ, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు , ఇన్సూరెన్స్ బ్యాంకు , కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పిలుపునిచ్చాయని పేర్కొన్నారు. దీంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ వెంకట స్వామి, వీవీ నరసింహ, ఏ ఐ టీయూసీ జిల్లా కార్యదర్శి బీ సురేష్, ఆంజనేయులు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంజిపేట రాజు , పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మన్యం హరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

- పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పీ చైర్ పర్సన్ సరిత



గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గట్టు సత్యనారాయణ, ఇందువాసి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డ్ మెంబర్ ఆంజనేయులు, రాజు, శాంతి, ఆంజనేయులు, నరేష్, తిమ్మప్ప, మల్లయ్య, లక్ష్మణ, శివ తదితరులను జెడ్పీ చైర్ పర్సన్ సరిత కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

- టీఎస్ సీపీఎస్ఈయూ



గట్టు : పాత పెన్షన్ సాధనకు తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ గట్టు మండల అధ్యక్షులు రాజు సాగర్ పిలుపునిచ్చారు. మంగళవారం గట్టు మండలంలోని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్. ఎల్.ఎన్ రెండు రోజుల ఆంగ్ల శిక్షణ కార్యక్రమంలో ఆగస్టు 12న చలో హైదరాబాద్‌కు సంబంధించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ సీపీఎస్ఈయూ గట్టు మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రత లేక 2లక్షల సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ అనంతరం పొందే గ్రాట్యువిటీ, ఫ్యామిలీ పెన్షన్ జీవో లను మన ఉద్యమాల ఫలితంగానే సాధించుకున్నా మని గుర్తు చేశారు. ఇక ఫైనల్ గా మిగిలిన సర్వీస్ పెన్షన్ ను సాధించుకోవాలంటే సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఏకమై ఆగస్టు 12న హైదరాబాదులో తలపెట్టిన భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి ప్రభుత్వానికి తమ బలాన్ని, బలగాన్ని చూపించాలని అన్నారు. ఆగస్ట్ 12 శని వారం ఉదయం 9 గంటలకు గద్వాల్ జిల్లా కేంద్రం నుంచి, అయిజ మండల కేంద్రం నుంచి బస్సులు ఏ ర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ గట్టు మండల ప్రధాన కార్య దర్శి పరుష రాముడు, నరసింహ గౌడ్, తిరుమలేష్, విక్రంసింహ చారి, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్ మంజూరు చేయాలి : యూఎస్‌పీసీ

నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని జూన్ చివరి నాటికి తెలంగాణ మొదటి పీఆర్సీ గడవు ముగిసిన అది పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రెండవ పీఆర్సీ నియామకం జరగలేదని పీఆర్సీ లో ఉద్యోగ, ఉపాధ్యాయులు 22 నెలల కాలానికి ఆర్థిక నష్టాన్ని చవిచూశారని, ప్రస్తుత పీఆర్సీలో ఆర్థిక నష్టాన్ని నివారించడానికి ఐఆర్ (ఇంట్రిమ్ రిలీఫ్)మంజూరు చేయాలని యూఎస్‌పీసీ డిమాండ్ చేస్తుందని నారాయణపేట జిల్లా నాయకులు రెడ్డప్ప, బాలాజీలు తెలిపారు. విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీల వా రీగా పోరాటాలను నిర్వహిస్తుందని ఆగస్టు 12న జి ల్లా కేంద్రంలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని జిల్లా కేంద్రంలో 12 న జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు భీమయ్య, గోవిందు, రమేష్ ,ధర్మరాజు ,వాల్యా నాయక్ , వసంతరావు, బసవరాజ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ ఆంజనేయలు సూచించారు. మంగళవారం సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ మాట్లాడుతూ మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని, హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఆధునిక సాంకేతికత పెరుగుదలతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తతతోనే సైబర్ నేరాలను నివారించవచ్చని సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎల్లయ్య, పీసీ వెంకట్రాములు, హెచ్ జీ శ్రీనివాసులు, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.